


## ప్రభాస్ కల్కి మూవీ

# మరో సంచలనం

### మహేశ్ బాబు ఎంట్రీ ఇస్తున్నాడంటూ టాక్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ కల్కి 2898 రోజుకో సంచలన వార్తను తెస్తోంది. ఇండియన్ మైథాలజీ అండ్ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్నాడు. దాదాపు రూ.600 కోట్ల భారీ బడ్జెత్ తో హాలీవుడ్ రేంజ్ లో సినిమాను తెరకెక్కిస్తున్నారు. అందుకే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్ సినిమాపై అంచనాలు పెంచేయగా.. తాజాగా మరో భారీ అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదేంటంటే.. కల్కి సినిమా కాస్టింగ్ లిస్టులో మరో సూపర్ స్టార్ చేరాడని అంటున్నారు.. ఆ స్టార్ మరెవరో కాదు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు. అవును.. కల్కి సినిమాలో మహేష్ బాబు కూడా భాగం కానున్నాడట. సినిమాలో ప్రభాస్ విష్ణు అవతారం ఎంట్రీ సమయంలో వచ్చే సీన్ కి మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఇవ్వనున్నాడట. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే.. ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు కానీ,, నిజమైతే మాత్రం కల్కి సినిమా స్థాయి నెక్స్ట్ లెవల్ కి వెళ్లడం ఖాయం. ఇక కల్కి సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దుల్కర్ సల్మాన్, దీపికా పదుకొనె, దిశా పటాని వంటి స్టార్స్ నటిస్తున్నారు. వైజయంతి మూవీ బ్యానర్ నిర్మిస్తున్న ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి స్టార్ కాస్టింగ్ తో, భారీ అంచనాల మధ్య వస్తున్న కల్కి సినిమా ఇండియన్ సినిమాపై ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



# జాన్వీ పెళ్లి తిరుపతిలోనే..

## నెటిజన్ల పోస్టులు

### మీ ఇష్టమేనా అంటూ రిప్లై ఇస్తూ.. ర్యూమర్స్‌కు చెక్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన వివాహానికి సంబంధించి నెటిజన్ పెట్టిన పోస్ట్‌ను ఖండించారు. దీంతో మరోసారి ఆమె పేరు ట్రెండింగ్‌లోకి వచ్చింది.'జాన్వీ కపూర్ పెళ్లి తిరుపతిలో జరుగనుంది. బంగారు రంగు శారీ కట్టుకోనున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పారు' అని ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ పెట్టారు. దీనికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై ఇచ్చారు. ఇక ఈ పోస్ట్‌కు అభిమానులు కూడా సరదాగా కామెంట్స్ పెడుతున్నారు. 'మీకు కూడా తెలియకుండా మీ పెళ్లి చేసేస్తున్నారు' అని ఒకరు అనగా.. 'మీరు పెళ్లి చేసుకునే వరకు వీళ్లు ప్రశాంతంగా ఉండేలా లేరు' అంటూ కామెంట్ చేశారు. కొంతకాలంగా జాన్వీ ప్రేమ వ్యవహారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే మనవడు శిఖర్‌తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో పాల్గొన్న జాన్వీ తన ఫోన్‌లో స్పీడ్ డయల్ లిస్ట్ నంబర్లను ప్రస్తావిస్తూ.. తన తండ్రి, చెల్లి, శిఖర్ పేర్లు చెప్పారు. దీంతో ఈ రూమర్స్‌కు బలం చేకూరింది. అలాగే 'మైదాన్' సినిమా ప్రీమియర్ షోలో ఆమె 'శిఖు' (శిఖర్ పహాడియా) అనే లోగో ఉన్న నెక్లెస్ వేసుకువచ్చారు. ఆ ఫొటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. దీంతో వీళ్లిద్దరిపై బాలీవుడ్ మీడియాలో పెళ్లి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సినిమాల విషయానికొస్తే.. 'దేవర'తో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామాఇది. అక్టోబర్ 10న మొదటి భాగం ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు రామ్ చరణ్-బుచ్చిబాబుల కాంబోలో రానున్న సినిమాలోనూ జాన్వీ నటిస్తున్నారు. త్వరలోనే దీని షూటింగ్ మొదలుకానుంది.




# విశ్వక్‌సేన్.. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి. ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే హీరో హీరోయిన్ల లిప్‌లాక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ.. ఎమోషన్స్‌తో మిమ్మల్ని షాక్‌కు గురి చేసే ఇంటెన్స్ టేల్ త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. విశ్వక్‌సేన్ ఈ చిత్రంలో లంకల రత్నగా కనిపించబోతున్నట్టు చేతిలో కత్తిపట్టుకున్న బ్యాక్ లుక్ స్టిల్ ద్వారా తెలియజేశారు మేకర్స్. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా బ్యాడ్ సాంగ్ అప్‌డేట్ అందించారు. మాస్ కా దాస్ కత్తి చేతపట్టుకొని శత్రువులను చీల్చి చెండాతున్నట్టుగా ఉన్న పోస్టర్.. సాంగ్ గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రాన్ని మే 31న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌తో హైప్ పెంచేస్తున్నారు. ఈ మూవీలో డీజే టిల్లు ఫేం నేహాశెట్టి (బొరజీ ఘారఃబిబా), అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. విశ్వక్‌సేన్ మరోవైపు ఘా10లో కూడా నటిస్తుండగా.. మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.




**విద్యార్థుల కృషి అభినందనీయం!**

మేడ్చల్: కృష్ణవేణి టాలెంట్ స్కూల్ న్యూ మారుతీ నగర్ అగ్రగామి సంస్థ 2023-2024 విద్యార్థులు మెరుగైన ఫలితాలతో మరొకసారి తామేంటో నిరూపించారు. విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల ఎనలేని ప్రోత్సాహం, ప్రధానోపాధ్యాయురాలి గారి సంకల్పం మరియు ఉపాధ్యాయుల అంకితభావం విజయానికి బాసటగా నిలిచాయని, పాఠశాల యాజమాన్యం వారు కొనియాడారు. ఇలాంటి ఉత్తమ ఫలితాలు భవిష్యత్ లో కూడా కొనసాగాలని ఆకాంక్షించారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana.
Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com